శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శనివారం, 17 జూన్ 2023



మీరు బలంగా మారండి.. పార్టీని బలోపేతం చేయండి

* జనసేన ప్రభుత్వాన్ని స్థాపించే దిశగా అడుగులు వేద్దాం
* పిఠాపురం నియోజకవర్గ నాయకులతో జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్

'ఇంట్లో కూర్చుని గెలిచేయాలి.. అధికారం వచ్చేయాలంటే కుదరదు. పార్టీ కోసం కష్టపడే నాయకులుగా మీరు మరింత మందిని కలుపుకొని ముందుకు వెళ్లాలి. అన్ని చోట్లకు పవన్ కళ్యాణ్ రావాలంటే ఎలా? పార్టీ ఉన్నతి కోసం బలంగా కష్టపడాలి. మనందరిలో సమన్వయం అనేది ప్రధానం. నిజాయతీని నమ్ముకున్న పార్టీ మనది. జనసేన ప్రభుత్వాన్ని స్థాపించే దిశగా అడుగులు వేద్దామ'ని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. గురువారం గొల్లప్రోలులో ఓ ఫంక్షన్ హాల్లో పిఠాపురం నియోజకవర్గ నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పార్టీ పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. నియోజకవర్గ రాజకీయ సమీకరణాలు, సమస్యలపై చర్చించారు. అనంతరం శ్రీ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "కులాలు , వర్గాలను దాటి రాజకీయం చేయాలి. ఒక కులానికి ఒక పార్టీ అన్న పద్దతి ఉండకూడదు. మన ఆలోచనలు ఉన్నతంగా ఉండాలి. నాయకత్వమంతా ఒకే తరహా ఆలోచనలో ముందుకు వెళ్లాలి. సోషల్ ఇంజినీరింగ్ లో భాగంగా కులాలన్నీ కలసికట్టుగా నడవాలన్నదే నా ఆలోచన. నేను విలువలు చెప్పను... వాటిని పాటించే వ్యక్తిని. కొత్తతరం నాయకుల్ని తీసుకురావాలన్నదే నా ఆకాంక్ష. తెలుగుదేశం, వైసీపీ లాంటి పార్టీలకు ఇన్ స్టెంట్ గా అనుభవం ఉన్నా నాయకులు దొరికేశారు. వారికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. ప్రతికూల పరిస్థితుల మధ్య మనం ఎదురెళ్తున్నాం. నాయకులుగా మీరు ముందుగా నియోజకవర్గాల్లో సమస్యలు తెలుసుకోండి. పని చేసుకుంటూ ముందుకు వెళ్లండి" అని చెప్పారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శనివారం, 17 జూన్ 2023

పిఠాపురంలో వారాహి ప్రభం'జనం'

* ప్రజాక్షేత్రంలో పరుగులు పెట్టిన జనసేన రథం ★ శ్రీ పవన్ కళ్యాణ్ గారికి అపూర్వ స్వాగతం
★ వారాహి రథం నుంచి అభివాదం చేస్తూ శ్రీ పవన్ కళ్యాణ్ గారి రోడ్ షో

శతఘ్ని న్యూస్: ప్రజాక్షేత్రంలో జనసేన ప్రచార రథం వారాహి విజయనాదం చేస్తూ పరుగులు పెట్టింది. ఆశేష జన వాహిని పిఠాపురం పుర వీధుల్లో వారాహి విజయ యాత్రలో పాల్గొని బ్రహ్మరథం పట్టారు. వేలాదిగా తరలివచ్చిన జనసైనికుల కేరింతల మధ్య శ్రీ పవన్ కళ్యాణ్ గారు వారాహిపై నిల్చొని విజయ యాత్ర చేపట్టారు. పిఠాపురం పుర వీధుల్ని ముంచెత్తిన జనప్రవాహం.. జనసైనికుల జయ జయధ్వానాల మధ్య సాగింది. రెండు కిలోమీటర్ల మీద రోడ్ షో నిర్వహించారు. వారాహి యాత్ర ప్రారంభాన పిఠాపురం మహిళలు పసుపు, కుంకుమలు చల్లి, నీళ్లు వార పోశారు. అక్కడి నుంచి జన ఉప్పెన రక్షణ కవచంగా అడుగులు వేయగా జనసేన వారాహి విజయ యాత్ర మొదలయ్యింది. శ్రీ పవన్ కళ్యాణ్ గారు తన కోసం వచ్చిన అభిమాన సంద్రానికి అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. రహదారికి ఇరువైపులా ఉన్న భవనాలపై నుంచి ప్రజలు దారిపొడుగునా వారాహిపై పూల వర్షం కురిపించారు. పలువురు జనసేన నాయకులు వారాహి రథం ముందు నడిచారు.

★ కిక్కిరిసిన పిఠాపురం పుర వీధులు

బస్టాండ్ సెంటర్ నుంచి మొదలైన జనసేన వారాహి విజయ యాత్ర పిఠాపురం మెయిన్ రోడ్డు, కోట గుమ్మం సెంటర్, పల్లపు వీధి మీదుగా ఉప్పాడ బస్టాండ్ వరకు సాగింది. శ్రీ పవన్ కళ్యాణ్ గారి యాత్ర సాగిన రెండు కిలోమీటర్ల రహదారి ఇసుక వేస్తే రాలనంత. జనంతో నిండిపోయింది. శ్రీ పవన్ కళ్యాణ్ గారు ముఖ్యమంత్రి కావాలన్న తమ ఆకాంక్షను వ్యక్తపరుస్తూ పిఠాపురం ప్రజలు దారిపొడుగునా ప్లకార్డులు ప్రదర్శించారు. మరికొంత మంది తమ సమస్యలను ప్లకార్డుల రూపంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకువచ్చారు.

శ్రీ పవన్ కళ్యాణ్ గారు పిఠాపురం నుంచి పోటీ చేయాలంటూ పట్టణంలోని ప్రధాన కూడళ్లలో పలువురు పోస్టర్లు ఏర్పాటు చేశారు. పిఠాపురం పట్టణం మొత్తం శ్రీ పవన్ కళ్యాణ్ గారి స్వాగత తోరణాలతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలతో నిండిపోయింది. బహిరంగ సభ ప్రాంగణం వద్ద జనసేనాని ప్రసంగం వినేందుకు తరలివచ్చిన జన ప్రవాహంతో కిక్కిరిసిపోయింది.

★ కాకినాడలో ఘనస్వాగతం

పిఠాపురం సభ ముగించుకుని వారాహి విజయ యాత్ర నిమిత్తం కాకినాడ చేరుకున్న శ్రీ పవన్ కళ్యాణ్ గారికి నగర శివార్లలో పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. శనివారం నుంచి వారాహి యాత్ర కాకినాడ రూరల్, నగర నియోజకవర్గాల పరిధిలో కొనసాగుతుంది.



SRI TV
శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
శనివారం, 17 జూన్ 2023

ముఖ్యమంత్రి పదవి చేపట్టడానికి నేను సిద్ధం

★ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే అత్యున్నత రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం
★ పిఠాపురాన్ని ఆధ్యాత్మిక నగరంగా అభివృద్ధి చేస్తాం
★ ఆలయాలపై దాడుల కుట్ర చిచ్చు ముఖ్యమంత్రి ఆలోచనే
★ 219 ఘటనలు జరిగితే ఒక్క నిందితుడినీ పట్టుకోలేకపోయారు.
★ సమాజంలో గొడవలు జరిగితే వైసీపీకి లాభం అన్నదే వారి ప్రణాళిక .
★ రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా నిర్వీర్యం
★ గంజాయికి రాష్ట్రమే కేరాఫ్ అడ్రస్ చేశారు
★ పిఠాపురంలో వారాహి విజయ యాత్రలో జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు

శతఘ్ని న్యూస్: 'వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీకి సంపూర్ణ మద్దతు ఇచ్చి ముఖ్యమంత్రి స్థానం నాకు ఇవ్వగలిగితే శ్రీపాద శ్రీ వల్లభుడు పుట్టిన నేల సాక్షిగా చెబుతున్నాను.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే అత్యంత ఉన్నతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతాన'ని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అన్నారు. దశాబ్దం తర్వాత అన్ని అంశాల మీద పూర్తి అధ్యయనం చేసి, సంపూర్ణ అవగాహనతో ఈ మాట చెబుతున్నాను అన్నారు. దత్తాత్రేయ అంశలోని శ్రీపాద వల్లభుడు క్షేత్రం, అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన పిఠాపురం నుంచి అర్థిస్తున్నాను అన్నారు. రాష్ట్ర బాధ్యత తీసుకోవడానికి నేను సంసిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. జనసేన పార్టీ అధికారంలోకి వస్తే అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన పిఠాపురాన్ని ఆధ్యాత్మిక నగరంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. వారాహి విజయ యాత్రలో భాగంగా శుక్రవారం సాయంత్రం పిఠాపురంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మట్లాడుతూ "ఈ రాష్ట్రంలో ఎంత గొడవలు జరిగితే వైసీపీ అంత లాభపడుతుందనేది వైసీపీ నాయకుడి గేమ్ ప్లాన్. పిఠాపురం రాగానే నాకు రాష్ట్రంలో జరిగిన హిందూ ఆలయాల మీద దాడులు గుర్తుకొచ్చాయి. ఆధ్యాత్మిక క్షేత్రం పిఠాపురం నుంచే ఈ దాడులు మొదలయ్యాయి. 219 హిందూ ఆలయాల మీద దాడులు, విగ్రహాల ధ్వంసం సంఘటనలు జరిగితే ఒక్కరిని కూడా వైసీపీ ప్రభుత్వం పట్టుకోలేదు. దీని వెనుక చచ్చు ముఖ్యమంత్రి ఆలోచన దాగుంది. వైసీపీ నాయకుల కుట్ర దాగుంది. వరుసగా హిందూ ఆలయాల మీద దాడులు జరిగితే సనాతన ధర్మం నమ్మే హిందువులంతా వేరే మతస్థులను అనుమానించాలి. దాని ద్వారా వారితో గొడవ పడాలి. సమాజంలో ఘర్షణలు చెలరేగితే వైసీపీ దాని నుంచి బోలెడు లాభం పొందాలనే చచ్చు ప్రభుత్వం ఆలోచనలతోనే వరుసగా ఆలయాల మీద దాడులు జరిగాయి. సమాజంలో ఎన్ని గొడవలు జరిగితే వైసీపీ నాయకులకు అంత ఇష్టం. యువకులు తమ భవిష్యత్తును వదిలేసి పోలీసు కేసుల్లో ఇరుక్కుంటే ఈ నాయకులు అంత ఆనందపడతారు. పిఠాపురంలో మొదట హిందూ దేవతల విగ్రహం ధ్వంసం చేస్తే నిందితుడిని పిచ్చివాడు అని చెప్పారు. మరి 219 దాడులు, విగ్రహాల ధ్వంసం కూడా పిచ్చివాళ్ల పనేనా..? శ్రీరాముడి విగ్రహం తల నరికింది కూడా పిచ్చివాడేనా..? ఎందుకు విగ్రహాలు. ధ్వంసం చేసిన వారిని అరెస్టు చేయలేదు అంటే వైసీపీ దగ్గర సమాధానం ఉండదు. వైసీపీ అనే దుష్ట ప్రభుత్వం మరోసారి ఆంధ్రప్రదేశ్ లో అధికారంలోకి వస్తే ఎవరినీ బతకనివ్వరు. ప్రతి ఇంట్లోకి వైసీపీ గుండాలు వచ్చి దోచుకుంటారు. హంతకులు.. గుండాలు.. రౌడీలు.. అవినీతి పరులతో వైసీపీ ప్రభుత్వం నిండిపోయింది. వైసీపీ పార్టీ గుండాలకు నిలయం. నేర పూరిత రాజకీయాలంటే నాకు చాలా చిరాకు. జనసేన ప్రభుత్వంలో నేర చరితులకు స్థానం ఉండదు. ప్రతి వైసీపీ గూండాగాళ్లను బట్టలు ఊడదీసి నడి రోడ్డుపై ప్రజలతో కొట్టించే రోజు దగ్గర్లోనే ఉంది. క్రిమినల్ మైండ్ ఉన్న వారు పాలిస్తే క్రిమినల్స్ కు వత్తాసు పలకకుండా ఏం చేస్తారు. రాష్ట్రంలో ఆడబిడ్డ బయటకు వెళ్తే మళ్లీ సురక్షితంగా ఇంటికి వస్తుందా లేదా అనే భయం అందరిలోనూ ఉంది.

* సురక్ష ఆంధ్ర ప్రదేశ్ సాధిస్తాం

సాక్షాత్తు ఓ ఎంపీ కుటుంబానికే రక్షణ లేకుండా పోయిదంటే సామాన్యుడి పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. తుని దగ్గర వైసీపీ నాయకుడి అనుచరుడు భూమి కబ్జా చేశాడని ఓ ఆడబిడ్డ ఫిర్యాదు చేస్తే, ఆమెకు మానసికంగా బాగాలేదని కాకినాడ ఆస్పత్రిలో చేర్పించారు. కరోనా సమయంలో మాస్కులు లేవు అని చెప్పిన పాపానికి దళిత డాక్టర్ సుధాకర్ గారిని పిచ్చివాడు. అని ముద్ర వేసి, చనిపోయేలా చేశారు. ఓ నాయకుడు గూండాలతో బెదిరిస్తే, మరో వైసీపీ నాయకుడు బహిరంగంగా గన్ తో తిరుగుతాడు. ఇదీ వైసీపీ ప్రభుత్వంలోనే జరుగుతున్న తంతు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్ నేరాలకు అడ్డ అయిపోయింది. జనసేన ప్రభుత్వంలో "సురక్ష ఆంధ్రప్రదేశ్" ను సాధించి తీరుతాం. అన్నీ వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో జీవించేలా జనసేన బాధ్యత తీసుకుంటుంది. శాంతి భద్రతల పరిరక్షణను జనసేన ప్రభుత్వంలో మొదటి ప్రాధాన్య అంశంగా చేస్తాం. పోలీసులు స్వేచ్ఛగా విధులు నిర్వర్తించేలా చూస్తాం గత నాలుగేళ్లలో రాష్ట్రంలో శాంతిభద్రతలను నాశనం చేశారు. పోలీసుశాఖను నిర్వీర్యం చేశారు. వైసీపీ నాయకులు చెప్పిందే చట్టం... వేసిందే శిక్ష అన్నట్లు పరిస్థితి తయారైంది. పోలీసులపై పూర్తిస్థాయిలో వైసీపీ ఒత్తిళ్లు ఉన్నాయి. కిందిస్థాయి నుంచి పైస్థాయి వరకూ ఒత్తిళ్లు పనిచేస్తున్నాయి. సున్నితమైన అంశాల్లో సైతం పోలీసులు వైసీపీ నేతల ఒత్తిళ్ల వల్ల ముందుకు వెళ్లలేకపోతున్నామని చెబుతున్నారు.

★ గంజాయిని వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమం రావాలి

రాజధాని లేని ఆంధ్రప్రదేశ్ ను గంజాయికి దేశ రాజధానిగా వైసీపీ మార్చింది. రాష్ట్రం నుంచి రవాణా అవుతున్న గంజాయి దేశంలోనే అధికం. ఆంధ్రప్రదేశ్ గంజాయి మత్తులో తూగేలా తయారు చేశారు. మన్యంలో విపరీతంగా గంజాయి పడుతుంటే, దాన్ని రవాణా చేసి లాభపడుతోంది వైసీపీ నాయకులు. ప్రతి గ్రామానికి, వీధిలో బహిరంగంగా గంజాయి దొరికే పరిస్థితి నేడు రాష్ట్రంలో ఉంది. రాష్ట్రంలో గంజాయిని వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమం రావాలి. జనసేన ప్రభుత్వంలో నిజాయతీ గల పోలీసు అధికారులకు స్వేచ్ఛగా వారి విధులను నిర్వర్తించేలా అధికారం కట్టబెడతాం. పోలీసులు వారి విధులను ఎలాంటి ఒత్తిళ్లకు, ప్రలోభాలకు గురి కాకుండా చేస్తే సమాజం అద్భుతంగా తయారవుతుంది. మంగళగిరి కేంద్ర కార్యాలయంలో నేను ఉన్నపుడు ఓ ఆడబిడ్డ తన సమస్యను చెప్పుకోవాడానికి వచ్చింది. తాడేపల్లిలో నివసించే ఆ బిడ్డ ఇంటికి సీఎం ఇంటి రోడ్డు వెడల్పు కోసం కొట్టేశారు. పరిహారం ఇవ్వలేదు. దీని గురించి నేను మాట్లాడతానని హామి ఇచ్చిన తర్వాత మళ్లీ అదే ఆడబిడ్డ 10 రోజులకు మళ్లీ పార్టీ కార్యాలయం వద్ద కనిపించారు. అన్నయ్య మీతో మాట్లాడాలని జనంలో నించుంటే నేను దగ్గరికి పిలిచాను.. ఏమైందని అడిగితే ఆ తల్లి చెప్పే విషయాలు నాకే కన్నీళ్లు తెప్పించాయి. నన్ను కలిసి, వినతిపత్రం ఇచ్చిన తర్వాత నుంచి వైసీపీ నాయకులు వేధించడం మొదలుపెట్టారు. ఇంట్లోకి కూరగాయాలు తీసుకొస్తానని చెప్పిన అన్నను మూడు రోజుల తర్వాత ఆటోలో శవంగా తీసుకొచ్చి ఇంటి ముందు పడేశారు. నన్ను కలిశారు అన్న ఒకే కారణంతో ఆ కుటుంబాన్ని వైసీపీ నాయకులు సర్వనాశనం చేశారు. ఆ ఆడబిడ్డ వేదన, కన్నీటి తడి నుంచే జనవాణి కార్యక్రమం ప్రారంభించాలనే ఆలోచన వచ్చింది. రాష్ట్రంలోని అందరి కన్నీటి బాధలను స్వయంగా వినాలని నిర్ణయించుకున్నాను.

★ ఏడుకొండల స్వామితో ఆటలాడుతున్నారు జాగ్రత్త

వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత తిరుమలలో దోపిడీ ఇష్టారాజ్యం అయిపోయింది. శ్రీవాణి ట్రస్టు అని దర్శనం కోసం పెట్టారు. రూ.10 వేలు కడితే దర్శనం ఉంటుంది. అయితే కట్టిన డబ్బుకు బిల్లు ఉండదు. కేవలం రూ. వేయికి మాత్రమే టిక్కెట్ కేటాయించినట్లు లెక్కలుంటాయి. మిగిలిని రూ.9 వేలు ఎక్కడికి వెళ్తున్నాయో తెలీదు. ఏడుకొండల స్వామితో ఆటలాడుతున్నారు. నామరూపాలు లేకుండా పోతారు జాగ్రత్త. హిందూ ఆలయాలు, వాటి ఆస్తుల మీద వైసీపీ ప్రభుత్వం కన్నేసింది. దేవాదాయశాఖను నిర్వీర్యం చేసి, కేవలం ఆలయాల వద్ద ఉన్న ఆస్తులను కాజేయడానికి ఈ ప్రభుత్వం చూస్తోంది. పిఠాపురం ఆధ్యాత్మిక శోభ ప్రాంతం. దీన్ని ఆధ్యాత్మిక రాజధానిగా తీర్చిదిద్దుతాం.

★ అన్నవరంలో నా రెండు చెప్పులు కొట్టేశారు..!

మొన్న అన్నవరం శ్రీ సత్యదేవుడి దర్శనానికి వెళ్లినపుడు నాకు ఎంతో ఇష్టమైన రెండు చెప్పులను ఎవరో కొట్టేశారు. ఆ తర్వాత నాకు ఎవరో చెప్పారు. మీ చెప్పులు టీవీలో ఓ వ్యక్తి చేతిలో కనిపించాయి అని... ఆ చెప్పులంటే నాకు చాలా ఇష్టం. దయచేసి ఆయన దగ్గర తీసుకొని, నా చెప్పులు నాకు ఇప్పించండి. ఇలా వైసీపీ నాయకులు చెప్పులను కూడా కాజేస్తే ఎలా..? దయచేసి ఆ చెప్పులు మాత్రం మర్చిపోకుండా ఇప్పించండి. గుళ్లలో చెప్పులు కూడా పట్టుకుపోయేలా ఈ నాయకులు తయారయ్యారు.

★ రివర్స్ టెండరింగ్ పేరుతో నాటకం

సాగునీటి రంగానికి బడ్జెట్లో రూ.1200 కోట్లు కేటాయించారు. పిఠాపురం ప్రాంతానికి సాగునీరు అందించే ఏలేరు రిజర్వాయర్ నిధులేవీ కేటాయించలేదు. రివర్స్ టెండరింగ్ పేరుతో పనులు నిలిపేశారు. మళ్లీ ఏ మాత్రం నిధుల కేటాయింపు జరగలేదు. గొల్లప్రోలు ప్రాంతం దీనివల్ల మురుగుతో నిండిపోతోంది. కాలువల పూడికతత లేదు. పనులు చేయమంటే రివర్స్ టెండరింగ్ అంటూ నాటకాలు ఆడటం తప్ప, ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేకపోయారు. పిఠాపురం చుట్టపక్కల నుంచి అక్రమంగా మట్టిని రోజూ తవ్వుతున్నారు. రోజుకు 300 లారీల మట్టిని అమ్ముకుంటున్నారు. అంటే రోజుకు రూ.2 కోట్లను దోచేస్తున్నారు. ఈ సొమ్ము వైసీపీ నాయకుల జేబుల్లోకే వెళ్తొంది. కాకినాడ ఎమ్మెల్యే అనుచరులు అందినకాడికి మట్టి బొక్కిస్తున్నారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి మాత్రం చేయడం లేదు.

★ యువతకు మొండి చేయి

అధికారంలోకి రాగానే ప్రతి ఏడాది జనవరిలో యువతకు జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. దాదాపు 2.50 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పారు. ఇప్పటి వరకు ఆ హామీ నెరవేర్చలేకపోయారు. జనసేన పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి నియోజకవర్గంలో ఏటా 500 మంది యువతను ఎంపిక చేసి, వారు వ్యాపారం పెట్టుకునేలా రూ.10 లక్షల మేర ఆర్థిక సాయం చేస్తాం. వారు పదిమందికి ఉపాధి కల్పించేలా వాళ్లను తీర్చిదిద్దుతాం.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శనివారం, 17 జూన్ 2023



వైసీపీ పాలనలో అన్ని వర్గాలకు వేదనలు.. వెతలే

* జనసేన ప్రభుత్వంలో ప్రజలందరికీ ఉపయోగపడే నిర్ణయాలు
* ప్రజలే అంతిమ నిర్ణేతలు
* కార్మికులు,కర్షక, చేతివృత్తుల వారితో సమావేశమైన జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: వింటే తెలుస్తుంది ప్రజల వేదనలు... గుండెను తాకే వెతలు. వైసీపీ పాలన మొదలయ్యాక కష్ట జీవులు, కర్షకులు, వ్యాపారులు... ప్రతి వర్గం ఆరి బాధలకు అంతుపొంత లేకుండా ఉంది. జనసేన వారాహి విజయ యాత్రలో భాగంగా శుక్రవారం గొల్లప్రోలులో కార్మికులు, కర్షకులు, చేతి వృత్తులవారు, వ్యాపారులు జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ సమావేశమయ్యారు. ప్రభుత్వ పాలనలో జరుగుతున్న అన్యాయాలను విని, స్వయంగా నోట్ చేసుకున్నారు. అన్నీ రంగాలకు వైసీపీ పాలనలో తీరని నష్టం జరుగుతోందని, సంక్షేమం ముసుగు వేసి అన్నీ రంగాలను డొల్ల చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇవ్వాల్సిన రాయితీలు, ప్రోత్సాహకాలు, నిధులు.. అన్నీ ఆగిపోయాయని వాపోయారు. ఒక్కొక్కరితో మాట్లాడి అందరి బాధలను శ్రీ పవన్ కళ్యాణ్ విన్నారు.



రాపర్తికి చెందిన శ్రీ ముప్పిడి అమరనారాయణ రెడ్డి అనే రైతు తాను ఎదుర్కొంటున్న ఇబ్బందులు తెలిపారు. వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు నిజమైన రైతులకు అందటం లేదని వాపోయారు. కోత మిషన్లను సైతం పొరుగు రాష్ట్రాల నుంచి తెప్పించుకోవడం వల్ల ఖర్చు పెరుగుతోందన్నారు. హేచరీలను నిర్వహించే వ్యాపారులు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. విద్యుత్ కోతలతోపాటు, విద్యుత్ సరఫరాలో తరచూ ఎదురయ్యే అవాంతరాలను శ్రీ పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు. భవన నిర్మాణ రంగంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను శ్రీ తోటకూర శివసత్యనారాయణ తెలిపారు. దుర్గాడకు చెందిన శ్రీ వెలుగుల లక్ష్మణ్, శ్రీ గొల్లపల్లి శివబాబు అనే రైతులు పొట్టి మిర్చి రకం వేసిన రైతులకు గిట్టుబాటు ధర దక్కడం లేదని వాపోయారు. ఇతర ప్రాంతాలకు వెళ్ళి భూములు కౌలుకు తీసుకొని బొప్పాయి లాంటి ఉద్యాన పంటలు వేసిన శ్రమ మాత్రమే మిగులుతుందన్నారు. ఉప్పాడకు చెందిన శ్రీ పలివెల నానిబాబు అనే యువకుడు మాట్లాడుతూ చేపలు విక్రయించేవారికి అవసరమయ్యే తాటాకు బుట్టల్లాంటివి చేసుకొని జీవిస్తామని, ఈ వృత్తిలో ఉన్నవారికి ఎలాంటి ప్రోత్సాహకాలు, రుణాలు రావడం లేదన్నారు. చేబ్రోలుకు చెంది శ్రీ జయకృష్ణ అనే యువకుడు గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు ప్రక్రియ పెట్టడం ఎదురవుతున్న ఇక్కట్లను, సర్వేలో కొలతలు తేడా వస్తున్నాయని చెప్పారు.

ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ''జనసేన ప్రభుత్వంలో అన్ని వర్గాలకు మేలు చేసే పాలసీలు ఉంటాయి. అందరితో మాట్లాడి, క్షేత్రస్థాయిలో జరుగుతున్న విషయాలను విన్న తర్వాత అందరికీ అవసరమయ్యే నిర్ణయాలు తీసుకుంటాం. ప్రతి రంగంలోనూ సమస్యలు కుప్పలుతెప్పలుగా కనిపిస్తున్నాయి. వైసీపీ పాలనలో రాష్ట్రంలోని అందరి జీవితాలు నాశనం అయ్యాయి. సంక్షేమం ఆశ చూసి, ప్రజలకు భవిష్యత్తు లేకుండా చేస్తున్నారు. మళ్లీ ఆంధ్రప్రదేశ్ పునర్వైభవం సాధించే దిశగా జనసేన ప్రభుత్వంలో పాలన ఉంటుంది. కులం, మతం, వర్గంతో సంబంధం లేకుండా ప్రజల జీవితాలు బాగు పడే నిర్ణయాలుంటాయి. మా ప్రభుత్వంలో ప్రజలే అంతి నిర్ణేతలు అవుతారు'' అని భరోసా ఇచ్చారు.

జనసేన భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి

జాంబవని పేట గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకులను కలిసిన జనసేన నేతలు

శతఘ్ని న్యూస్: ముమ్మిడివరం నియోజకవర్గం: పల్లవారిపాలెం, జాంబవని పేట గ్రామంలో శుక్రవారం జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గ ఇన్చార్జ్ బాలకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్య, అమలాపురం పార్లమెంట్ ఇంచార్జ్ డిఎంఆర్ శేఖర్ మరియు కొత్తపేట ఇన్చార్జి బండారు శ్రీను ఎమ్మార్పీఎస్ నాయకులను కలిసి జూన్ 21వ తేదీన వారి యొక్క సమస్యలు వివరించి, పవన్ కళ్యాణ్ గారి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లింగోలు పండు, బండారు వెంకన్న బాబు, గొల్ల కోటి వెంకన్న బాబు, సత్తాల సంపత్ రావు, సత్తాల ఏసుబాబు, కొల్లి రామస్వామి, బొమ్మి సత్యనారాయణ, సత్తాల పవన్ కళ్యాణ్, సత్తాల దిలీప్, సత్తాల ప్రసన్నకుమార్, బొమ్మి నాగార్జున, సత్తాల సత్యనారాయణ, సప్తల సిద్దు, జక్కంపూడి కిరణ్, చింతలపూడి వెంకటేశ్వరరావు, కాకిలేటి కృష్ణ, వల్లభ రెడ్డి, సతీష్, ఏవీఎస్ఎన్ మూర్తి, పి శ్రీనివాస్, సిహెచ్ ప్రశాంత్, పి శివాజీ, జనసేన నాయకులు, కార్యకర్తలు మరియు వీరమహిళలు పాల్గొన్నారు.



SRI TV
శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శనివారం, 17 జూన్ 2023

వారాహి యాత్రను విజయవంతం చెయ్యండి.. గాదె

ఇంటి ఇంటికి వారాహి యాత్రలో పాల్గొన్న గాదె వెంకటేశ్వరరావు

వారాహి రథయాత్రని జైత్రయాత్ర చెయ్యండి

శతఘ్ని న్యూస్: కాకినాడ: జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తలపెట్టిన వారాహి యాత్ర విజయవంతం కావాలని, 4వ రోజు కాకినాడ టౌన్ లో కాకినాడ నగర అధ్యక్షులు సింగిశెట్టి అశోక్ ఏర్పాటుచేసిన ఇంటి ఇంటికి వారాహి యాత్ర కార్యక్రమంలో జనసేన నాయకులు గాదె వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కాకినాడ సిటీ 27, 28వ డివిజన్లో ప్రతి ఇంటికి వెళ్లి బొట్టు పెట్టి మరియు వారికి కరపత్రాలు ఇచ్చి వారిని వారాహి యాత్రకు ఆహ్వానిస్తూ పవన్ కళ్యాణ్ గారిని, జనసేన పార్టీని బలపరచాలని, వారాహి రథయాత్రని జైత్రయాత్రగా చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాకినాడ టౌన్ కమిటీ సభ్యులు, వార్డు అధ్యక్షులు, జనసైనికులు మరియు వీరమహిళలు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్‌ను విమర్శిస్తే సహించేది లేదు: గురాన అయ్యలు

శతఘ్ని న్యూస్: విజయనగరం: వైకాపా మంత్రులు, ప్రజాప్రతినిధులు తమ యోగ్యత మరచి జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌పై విమర్శలు చేస్తే సహించేది లేదని జనసేన పార్టీ నాయకులు గురాన అయ్యలు హెచ్చరించారు. శుక్రవారం తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజలు పడుతున్న ఇబ్బందులు, సమస్యలను పవన్ కళ్యాణ్ లేవనెత్తితే వైకాపా ప్రజాప్రతినిధులు మితిమీరి విమర్శలు చేయడం బాధాకరమన్నారు. ముఖ్యంగా బందర్ నాని సంస్కారం లేని మాటలు మాట్లాడుతున్నారన్నారు. పవన్ కళ్యాణ్‌ను విమర్శించే అర్హత నానికి లేదన్నారు. రాజకీయాలకు రాక ముందు నుంచే పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రజల హృదయాల్లో సుస్థిరమైన స్థానం ఏర్పరుచుకున్నారన్నారు. పవన్ కళ్యాణ్ తన విలువైన సమయాన్ని, ధనాన్ని ఖర్చు చేస్తూ, కులాలకు, మతాలకు అతీతంగా నిస్వార్థమైన రాజకీయం చేస్తున్నారని, అలాంటి వ్యక్తిపై కాపు నాయకులతో విమర్శలు చేయించడం సిగ్గుచేటన్నారు. కాపులంతా వైకాపా ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజల ఓట్లతో గెలిచిన వైకాపా ప్రజాప్రతినిధులు ప్రజలకు పాలేరుగా పనిచేయాలని, అలా కాకుండా అవినీతిపరుడైన జగన్మోహన్‌రెడ్డికి ఊడిగం చేయడం సిగ్గుచేటన్నారు. అలాగే జిల్లాకు చెందిన మంత్రి బొత్స రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా డ్యాన్సులు వేసే వ్యక్తి అవసరమా అని వ్యాఖ్యానించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గతంలో సినిమాల్లో డ్యాన్సులు చేస్తూ, రంగులు వేసుకున్న నందమూరి తారక రామారావు రాజకీయాల్లోకి వచ్చి ప్రభంజనం సృష్టించి, పాలనలో మార్పులు తీసుకువచ్చిన సంగతి బొత్స గుర్తుంచుకోవాలన్నారు. అవినీతిపరుడు, దుర్మార్గుడైన జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండడం ప్రజల దురదృష్టమన్నారు. ఇప్పటికైనా వైకాపా ప్రజాప్రతినిధులు నోరు అదుపులో పెట్టుకు మాట్లాడాలని, లేకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

త్రిపురాంతకంలో వారాహి పూజలో నేరెళ్ల సురేష్

శతఘ్ని న్యూస్: గుంటూరు: జనసేన గుంటూరు నగర అధ్యక్షులు నేరెళ్ల సురేష్ ఆధ్వర్యంలో త్రిపురాంతకంలో వేంచేసి ఉన్న వారాహి అమ్మ వారికి వారాహి యాత్ర విజయవంతంగా జరగాలని ఏ దుష్ట శక్తులు, శాడిస్టులు సైకోల దిష్టి పడకూడదని, అంతా మంచి జరగాలని వారాహి అమ్మవారికి అభిషేకాలు చేసి నైవేద్యాలు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింత రేణుక రాజు, సూరిశెట్టి ఉదయ్, రత్తయ్య, రవీంద్ర బండారు, పుల్లం శెట్టి ఉదయ్, కోటేశ్వరరావు పావులూరి, సుధా నాగరాజు, తోట కార్తీక్, నాగరాజు మిద్దె, పులిగడ్డ గోపి, నవీన్, నగర కమిటీ సభ్యులు మరియు జనసేన శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

కోటా చంద్రబాబు రిమాండ్ అప్రజాస్వామికం

శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గం: చిందేపల్లి గ్రామం రోడ్డు సమస్య కోసం పోరాటం చేసిన కోటా చంద్రబాబుపై పోలీసులు పెట్టిన అక్రమ కేసుల్లో భాగంగా గురువారం హైకోర్టు వాయిదా నిమిత్తం విజయవాడ వెళ్లిన కోటా చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసి విజయవాడ నుండి శ్రీకాళహస్తి నియోజకవర్గం, ఏర్పేడు పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు ఆయనను శుక్రవారం శ్రీకాళహస్తి సబ్ జైల్ నందు 14 రోజుల పాటు రిమాండ్ కు తరలించారు. కోటా చంద్రబాబు రిమాండ్ అప్రజాస్వామికం అని జనసేన తరపున నాయకులు పేర్కొన్నారు.

పేర్ని నానికి అళహరి సుధాకర్ స్ట్రాంగ్ కౌంటర్

శతఘ్ని న్యూస్: కావలి: జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పై పేర్ని నానీ అనుచిత వ్యాఖ్యలను కావలి ఇంఛార్జి అళహరి సుధాకర్ తీవ్రంగా ఖండించారు. శుక్రవారం కావలి జనసేన కార్యాలయంలో అళహరి సుధాకర్ ఆధ్వర్యములో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో సుధాకర్ నాయకులతో కలిసి పేర్నినానిపై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వారాహి మొదటి సభ జయప్రదం కావడంతో తట్టుకోలేక వైసీపీ పార్టీ తాడేపల్లి నుండి ఇచ్చిన స్క్రిప్ట్ ను బందరు పిచ్చికుక్క రెండు చెప్పులు చూపిస్తూ మాట్లాడారని. నిన్ను నువ్వు అనుకున్నట్లు విశ్వాసం గల కుక్క, పాలేరు తనము చూపించాల్సింది జగన్ మీద కాదు, నీ బందరు ప్రజలమీద చూపించు. అంతే కానీ పవన్ కళ్యాణ్ గారిపై మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు. జిల్లా కార్యదర్శి వేంకట సుబ్బయ్య, టౌన్ ప్రెసిడెంట్ పోబ్బా సాయి, కావలి అధికార ప్రతినిధి రిషికేష్, బెల్లంకొండ వేంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కాపుల నాయకుడిని కాపుల చేత తిట్టిపిస్తే ఈసారి కాపుల ఓట్లు వైసీపీకి వస్తాయి అనుకోవడం జగన్ భ్రమ అని, జగనన్న మెప్పుకోసం రేపు నీ కొడుక్కి ఎమ్మెల్యే టికెట్ ఇస్తాడని కుక్కలాగా మొరిగినా ప్రయోజనము ఉండదని అన్నారు. ఈ కార్యక్రమములో శరణ్, ఆలా శ్రీనాథ్, మని, రవి కుమార్, మస్తాన్, ప్రవీణ్, తాసిఫ్, రామకృష్ణ, నాగార్జున, మహేంద్ర, షాన్బాషా, మౌలాలి, శ్రీహరి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ రోడ్డు నిర్మాణాలను ఆపాలి

శతఘ్ని న్యూస్: కురుపాం నియోజకవర్గం: గరుగుబిల్లి మండలం కొంకుడువరం గ్రామం పంచాయతీ కొంకుడువరం గ్రామానికి అనుకోని ఉన్న చినగుడవ, పెద్ద గుడవ, గదవల గ్రామాలకు కొండలను ఆనుకోని కొండ పోరంబోకు ప్రాంతంలో 2 కోట్లు ఎన్ఆర్జేసీ నిధులతో రోడ్లను వేస్తున్నారు. అక్రమ మైనింగ్, లైసెన్సు లేని తారు ఫ్యాక్టరీ నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు ప్రజలు సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారని, అక్కడ ప్రజలు క్వారీలు, తారు ఫ్యాక్టరీ లతో ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయం తెలుసుకుని రాష్ట్ర ప్రచార కార్యదర్శి బాబు పాలూరు చినగుడబా నుండి కొంకుడువరం వరకూ అక్రమంగా వేస్తున్న రోడ్డును అడ్డుకొని కొంకుడువరం, చినగుడబా, పెద్దగుడబ, గదభవలస గ్రామ ప్రజలతో ధర్నా చేయడం జరిగింది.. ఈ రోడ్డుని తారు ఫ్యాక్టరీ ఇక్కడితో ఆపకపోతే సోమవారం జరిగే కలెక్టర్ ఆఫీస్ స్పందన కార్యక్రమంలో ఈ 4 గ్రామ ప్రజలతో కలిసి కలెక్టర్ ఆఫీస్ లో ధర్నా చేయడం జరుగుతుందని హెచ్చరించడం అయినది. ఈ కార్యక్రమంలో బొబ్బిలి మండల అధ్యక్షులు సంచాన గంగధర్, కురుపాం నియోజకవర్గ విజయనగరం జిల్లా జనసేన కార్య నిర్వహణ కార్యదర్శి గౌరీ శంకర్, పార్వతీపురం నియోజకవర్గం జనసేన నాయకులు గణేష్, కర్రి మణికంఠ ఈ కొంకుడువరం పంచాయతీ గ్రామ సర్పంచు అప్పలనాయుడు, చిన గుడబ, పెద్ద గుడబ గడవలస గ్రామాల ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

SRI TV

జనగళమే మా గళం

శనివారం, 17 జూన్ 2023



ప్రమాదంలో గాయపడిన వ్యక్తులకు కువైట్, నందలూరు జనసేన అండ

శతఘ్ని న్యూస్: రాజంపేట నియోజకవర్గం: ఊటుకూరులో ఇటీవల రోడ్డుప్రమాదంలో గాయపడి ఆర్ధిక భారాన్ని మోయలేక సాయం అర్జించిన కొడిదెల తిరుపాలమ్మకు జనసేన పార్టీ కోవైట్ సభ్యులు, నందలూరు జనసైనికులు 42,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసారు. ఈ కార్యక్రమానికి అతికారి దినేష్ ముఖ్యఅతిథిగా విచ్చేసారు. అనంతరం ఊటుకూరు జనసైనికుడు అనిల్ కుమార్ గాయాలపాలవడంతో అతనిని కలిసి 10,000 రూపాయలను రాజంపేట, నందలూరు జనసేన పార్టీ సభ్యులతో కలిసి జనసేన పార్టీ కువైట్ సభ్యులు ఆర్ధిక సాయం చేయడం జరిగింది. ఈ సహాయాన్ని రాష్ట్రకార్యదర్శి ముఖరం చాంద్, రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీమతి కీర్తన, రాజంపేట యువనాయకులు అతికారి దినేష్ ఆధ్వర్యంలో అభాగ్య కుటుంబాలకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కత్తి సుబ్బరాయుడు, కోలాటం హరి, పోలిశెట్టి శీను, కొండల రవి, గుగ్గిల నాగార్జున, బెల్లంపల్లి శ్రీనివాస్, వీరయ్య ఆచారి, హేమంత్, చిన్న, జానీ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి జనసేన కార్యక్రమంలో పాల్గొన్న బొర్రా

శతఘ్ని న్యూస్: సత్తెనపల్లి నియోజకవర్గం: నకరికల్లు మండలం, నకరికల్లు గ్రామంలో జనసైనికుల ఆహ్వానం మేరకు ఇంటింటికి జనసేన కార్యక్రమం, జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి సత్తెనపల్లి నియోజకవర్గనాయకులు బొర్రా వెంకట అప్పారావు ముఖ్యఅతిథిగా విచ్చేసారు. కార్యక్రమంలో మొదటిగా గ్రామంలోని ఇంటింటికి జనసేన కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రతి ఇంటికి పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను, సిద్ధాంతాలను ప్రజలకు తెలియజేయడం జరిగినది. తరువాత జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగినది. ఈ కార్యక్రమంలో బొర్రా వెంకట అప్పారావు మాట్లాడుతూ నేను కూడా బుధవారం జరిగిన వారాహి యాత్రలో పాల్గొన్నాను పవన్ కళ్యాణ్ గారి వెంట యువకులే ఎక్కువగా ఉన్నారు. పవన్ కళ్యాణ్ గారి బలం యువకులే. మీరంతా ఒకసారి ఆలోచించి పవన్ కళ్యాణ్ గారు చెప్పే వరకు ఏ ఇతర పార్టీలతో కలిసి వెళ్లకుండా, పవన్ కళ్యాణ్ గారి నోటి వెంట వచ్చిన తరువాతే ఇతర పార్టీలతో పొత్తు అని తెలిపారు. ఈ వైసీపీ పాలనలో ఇసుక మాఫియా, మైనింగ్ మాఫియా ప్రజలను దోచుకుంటున్నాయని, వైసిపి నాయకులు బూతులకి బ్రాండ్ అంబాసిడర్లని తిట్టడం మాకు వచ్చు అని ఎద్దేవా చేశారు. మా నాయకుడు ఎప్పుడు శాంతియుతంగానే ఉంటారని ప్రజలకు మంచి చేసే మంచి ఆలోచన ఉన్న వ్యక్తి పవన్ కళ్యాణ్ గారు అని అన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలని అన్నారు. పవన్ కళ్యాణ్ గారిని సీఎం చేయడమే మా లక్ష్యం మా జనసైనికుల లక్ష్యం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, కౌన్సిలర్, సత్తెనపల్లి నియోజకవర్గ మండల అధ్యక్షులు, మండల కమిటీ వారు, గ్రామ అధ్యక్షులు, గ్రామ కమిటీ సభ్యులు, ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు, వీరమహిళలు, జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బీసీల లక్ష రూపాయల పథకానికి దరఖాస్తుల గడువు పెంచాలి

శతఘ్ని న్యూస్: భైంసా: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు లక్ష రూపాయల సబ్సిడీ లోన్ ఇస్తామని గొప్పలు చెప్పి షరతులు పెట్టి అతి తక్కువ సమయం కేటాయించి, దరఖాస్తులకు ఆహ్వానం పలికారు. కాని దేవుడు వరమిచ్చి పూజారి అడ్డు పడ్డట్టు అధికారుల పని తీరు అస్సలు బాగా లేకపోవడాన్ని జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నాయకులు సుంకెట మహేష్ బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది. ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాల కోసం ప్రజలు పడుతున్న అవస్తలు అంత, ఇంత కాదు. పనులు అన్నీ వదులుకొని తహాశీలార్ కార్యాలయం చుట్టూ తిరిగి తిరిగి అనేక ఇబ్బందులు పడుతున్నారు. కనీసం ఆఫీసుల్లో కనీస సౌకర్యాలు లేక చెట్ల కింద సేద తీరే పరిస్థితి దాపురించింది. దానికి తోడు నెట్వర్క్ రావడం లేదు అని అధికారులు చెప్పే సరికి భాదతో వెనుదిరిగి వెళ్తున్నారు. అదేవిధంగా మీ సేవా సెంటర్లలో హార్డ్ కాపీ పేపర్లు లేకపోవడంతో మండల, మున్సిపల్ ఆఫీసులో దరఖాస్తులు తీసుకోవడం లేదు. ఒక పక్క సమయం మించి పోతుంది, ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇట్టి సమస్యను కలెక్టర్ గారు స్పందించి సమస్యకు మార్గం చూపి న్యాయం చేయాలని కోరుతున్నామని, అలాగే ప్రభుత్వం వెంటనే గడువు తేదీని పొడిగించాలని డిమాండ్ చేసారు.

పేర్ని నానీ నోరుజాగ్రత్త.. తుమ్మి లక్ష్మీ రాజ్ స్ట్రాంగ్ వార్నింగ్

నోరు అదుపులో, మాట పొదుపులో ఉంటే మంచిది

పోయిన మంత్రి పదవులు మరలా పదవులు ఎలా తెచ్చుకోవాలా అనే తర్జన బర్జనలో వైసీపీ ఎమెల్యేలు

శతఘ్ని న్యూస్: విజయనగరం: జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పై పేర్ని నానీ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించిన ఉత్తరాంధ్ర మహిళా రీజనల్ కో ఆర్డినేటర్ తుమ్మి లక్ష్మి రాజ్ శుక్రవారం మీడియా ముఖంగా మాట్లాడుతూ.. మంద ఎక్కువై మంత్రి పదవులు పోయి మరలా పదవులు ఎలా తెచ్చుకోవలో అనే తర్చన బర్జనలో ఉన్న వైసీపీ ఎమెల్యేలకు పవన్ కళ్యాణ్ గారు ఆశాదీపంలా కనిపిస్తున్నరెమో ఆయన మీటింగ్ అవ్వగానే వీళ్ళ ప్రసంగాలే ఎక్కువైపోతున్నాయి.. పవన్ కళ్యాణ్ గారిపై వ్యాఖ్యలు చేసేటప్పుడు నోరు అదుపులో, మాట పొదుపులో ఉంటే మంచిది లేకపోతే మా వీరమహిళలతోనే చెప్పు దెబ్బలు, చీపురుకట్ట దెబ్బలు తినే రోజులు ఉన్నాయ్ మీకు... పదవి కావాలంటే అసెంబ్లిలో ప్రజ సమస్యలపై మాట్లాడండి ..అంతే గాని తగుదునమ్మా అని మా అధినేత జోలికి వస్తే ఖబడ్దార్ ఒక్కొక్కడికి.. అని లక్ష్మి రాజ్ విరుచుకు పడ్డారు.

ఎం.వి. నారాయణను పరామర్శించిన అళహరి సుధాకర్

శతఘ్ని న్యూస్: కావలి నియోజకవర్గం: అడ్వకేట్, కావలి నియోజకవర్గంలో ఎమ్మెల్యే గా పోటీ చేసిన సీనియర్ రాజకీయ వేత్త ఎం.వి. నారాయణ గత కొంత కాలంగా అనారోగ్యంతో ఉన్నారు. ఈ మధ్యనే బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి సీరియస్ అయిందని విషయంతెలుసుకున్న కావలి నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ అళహరి సుధాకర్, బెల్లంకొండ వెంకటేశ్వర్లు ఒంగోలు లోని వారి కుమార్తె హాస్పిటల్ కు వెళ్లి చూడటము జరిగింది. వారి శ్రీమతి చెప్పిన ప్రకారం రెండు రోజుల నుండి కళ్ళు తెరిచి చూస్తున్నారని, ప్రస్తుతం డాక్టర్స్ పర్యవేక్షణలోనే ఉన్నారని తెలిపారని అళహరి సుధాకర్ చెప్పారు. వారితో ఉన్న జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ.. నారాయణ గారు నాకు అత్యంత ఆప్తులు అని, వారు వారి అబ్బాయి రవి గారు ప్రజారాజ్యం పార్టీ తరుపున కావలి ఎమ్మెల్యే టికెట్ కోసం ట్రై చేస్తున్న సమయములో హైదరబాద్ లోని నా షోరూంలోనే ఎక్కువ సమయము గడిపేవారని గుర్తుచేసుకున్నారు. వారు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని తెలిపారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



శనివారం, 17 జూన్ 2023

జనం కోసం జనసేన 555వ రోజు

శతఘ్ని న్యూస్: జగ్గంపేట నియోజకవర్గం: జనం కోసం జనసేన 555వ రోజులో భాగంగా జనసేన పార్టీ ఎన్నికల గుర్తు గాజు గ్లాసుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం గండేపల్లి మండలం, సుబ్బయ్యమ్మపేట గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 250 గాజు గ్లాసులు పంచడం జరిగింది. నేటి వరకు నియోజకవర్గం మొత్తంగా 91710 గాజు గ్లాసులు పంపిణీ చేయడం జరిగింది. జనం కోసం జనసేన 556వ రోజు కార్యక్రమం శనివారం సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు జగ్గంపేట మండలం, కృష్ణాపురం గ్రామంలో కొనసాగించడం జరుగుతుంది. కావున అందుబాటులో ఉన్న జనసైనికులు అంతా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నామని జగ్గంపేట నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ పాటంశెట్టి శ్రీదేవిసూర్యచంద్ర తెలిపారు. ఈ రోజు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గండేపల్లి మండల ప్రధాన కార్యదర్శి సింగులూరి రామ్ దీప్, గండేపల్లి మండల కార్యదర్శి బలిరెడ్డి గణేష్, సుబ్బయ్యమ్మపేట నుండి గ్రామ అధ్యక్షులు గొల్లవిల్లి శ్రీను, బుసాల గణేష్, ఉగ్గిన చిన్న, యర్ర అనిల్, మోటూరి చరణ్, నామన సూర్యప్రకాష్, గొల్లవిల్లి రామ దుర్గాప్రసాద్, ఉప్పలపాడు నుండి అంకం ఓమ్ కృష్ణ, గోనేడ నుండి వల్లపుశెట్టి నానిలకు పాటంశెట్టి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఇంచార్జ్ పాటంశెట్టి సూర్యచంద్ర పవన్ కళ్యాణ్ వారాహి యాత్రలో పాల్గొంటారని, శ్రీదేవి నియోజకవర్గంలో జనం కోసం జనసేన కార్యక్రమం కొనసాగిస్తారని తెలియజేసారు.

గంధం మహోత్సవంలో పాల్గొన్న జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: కొండేపి నియోజకవర్గం: సింగరాయకొండలో శ్రీ శ్రీ శ్రీ మహబూబ్ సుభానీ గంధ మహోత్సవంలో గురువారం సాయంత్రం జనసేన నాయకులు పాల్గొని, రాష్ట్రంలో ప్రజలకోసం నిరంతరం నిజాయతీగా శ్రమించే కొణిదల పవన్ కళ్యాణ్ ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిని చెయ్యాలని, అల్లా ఆశీస్సులు ఎల్లపుడు ఉండాలని మరియు ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు అల్లా ఆశీస్సులు ఉండాలని జనసేన పార్టీ నుండి దువా చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో సింగరాయకొండ మండల అధ్యక్షులు ఐనాబత్తిన రాజేష్, జరుగుమల్లి మండల అధ్యక్షులు గూడా శశి భూషణ్, సింగరాయకొండ మండల ఉపాధ్యక్షులు సయ్యద్ చానాభాష, అధికార ప్రతినిధి సంకె నాగరాజు, మరియు ప్రధాన కార్యదర్శి కాసుల శ్రీనివాస్, కార్యదర్శులు అనుమలశెట్టి కిరణ్, కిచ్చెంశెట్టి ప్రవీణ్ కుమార్, ప్రచార కార్యదర్శిలు తగరం రాజు, షేక్ సుల్తాన్ భాష, మండల కమిటీ సభ్యులు శీలం సాయి, సయ్యద్ సుభాని, కూతల శ్రీనివాసరావు, జన సైనికులు, వీర మహిళలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

స్వాతి కుటుంబానికి అండగా నిలచిన జనసేన

శతఘ్ని న్యూస్: మదనపల్లి: ఈ రాష్ట్రంలో రాక్షస పాలన జరుగుతోందనడానికి ఉదాహరణ మదనపల్లి మండలం వేంపల్లి పంచాయతీ హరిజనవాడలో జరిగిన సంఘటన. హరిజనవాడకి చెందిన అదేమ్మ, కదిరిప్ప కూతురు స్వాతిపై వైసిపి గుండాలు దాడి చేసి, దుర్భాషలాడి, ఆ అవమానాన్ని భరించలేక అమ్మాయి ఆత్మహత్యాయత్నం చేసుకునే పరిస్థితికి వచ్చింది. విషయం తెలుసుకున్న మదనపల్లి జిల్లా ఆసుపత్రిలో జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగరపు రాందాస్ చౌదరి పరామర్శించి వారి కుటుంబానికి గ్రామ ప్రజలకి అండగా జనసేన పార్టీ ఉంటుందని హామీ ఇచ్చారు. స్వాతి వైద్య ఖర్చులకి ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి దగ్గర నుంచి జిల్లా మంత్రి నుంచి ఏమ్మెల్యే నుంచి గ్రామంలో కార్యకర్త వరకు దౌర్జన్యాలు, దాడులు చేయడం జరుగుతుందని పోలీస్ శాఖ వారు వెంటనే స్పందించి దోషులను కఠినంగా శిక్షించాలని అవసరం ఐతే జనసేన పార్టీ తరుపున హైకోర్టు వరకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా జంగాల శివరాం రాయల్, గడ్డం లక్ష్మీపతి, రెడ్డెమ్మ, శేఖర, రామక్రిష్ణ, కదిరిప్ప, అదేమ్మ, రవి, శివ, నరసింహులు, వెంకటరమణ, రఘు, నల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

వారాహి భారీ బహిరంగ సభను విజయవంతం చెయ్యండి

పెన్నాడ వారి పాలెం గ్రామంలో ఎమ్మార్పీఎస్, ఎస్.సి నాయకులను కలిసిన జనసేన నేతలు

శతఘ్ని న్యూస్: ముమ్మిడివరం నియోజకవర్గం: కర్రి వాన రేపు పంచాయతీ, పెన్నాడ వారి పాలెంలో గ్రామంలో జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గ ఇన్చార్జ్ బాలకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్య, కొత్తపేట ఇన్చార్జి బండారు శ్రీను ఎమ్మార్పీఎస్ మరియు ఎస్.సి నాయకులను కలిసి జూన్ 21వ తేదీన వారి యొక్క సమస్యలు వివరించి మరియు పవన్ కళ్యాణ్ గారి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొల్ల కోటి వెంకన్న బాబు, గుదటి జమి, బడారు వెంకన్న బాబు, పెన్నాడ శివ, పెన్నాడ రామకృష్ణ, పెన్నాడ సత్యనారాయణ, యార్లగడ్డ బాబ్జి, సవరపు ప్రసాద్, సవరపు బాబ్జి, అయినవిల్లి సుబ్బారావు, మోర్త రాము, పచ్చిమాల నాగరాజు, అయినవిల్లి శ్రీనివాస్, పెన్నాడ గోవిందరావు, కర్రీ నరేష్ పెన్నాడ లక్ష్మీనారాయణ, మహాదశ మణికంఠ, దంగేటి మణికంఠ, అయినవిల్లి రాజేష్, సవరపు లోవరాజు, రచ్చ ధర్మారావు, వీది కన్నయ్య మరియు పెన్నాడవారిపాలెం యువసేన మరియు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 17 జూన్ 2023

ఎర్రిబాగులోడు కోవూరు పెద్దమనిషి ప్రసన్న.. బందరు పెద్ద పిచ్చోడు పేర్ని నాని

శతఘ్ని న్యూస్: కోవూరు కలుజు పై బ్రిడ్జి నిర్మాణం చేపడతానని తెలిపిన ప్రసన్న దానిని పట్టించుకోవడం మర్చిపోయాడు.. ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకల కిషోర్ ఉపాధ్యక్షుడు సుధీర్ మీడియా సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ గారు మీటింగ్ స్టార్ట్ అవ్వగానే మాకంటే ఎక్కువ ఇంట్రెస్ట్ గా మీరు వింటారని వెంటనే ప్రెస్ మీట్ లు పెట్టి పాయింట్ టు పాయింట్ విమర్శిస్తారు. అనుచరులు వందల కోట్లు మునిగిపోతుంటే గమనించుకొని ఎర్రిబాగుల ప్రసన్న కి వారాహి చూసి మతిభ్రమించినట్లు ఉంది. ఈ పెద్ద మనిషి ప్రసన్న కోవూరు కలుజుపై బ్రిడ్జి నిర్మాణం చేపడతానని ఎన్నికలప్పుడు వాగ్దానం ఇచ్చి మాట తప్పుతాం మెడం తిప్పుతాం అనే తమ నానుడి నాచరించాడు. వరదలప్పుడు దీని పై గతం లో ప్రాణనష్టం కూడా జరిగిన సంగతి విధతమే. మొన్ననేగండవరంలో 200 మంది పేదలకు ఇల్లు పట్టాలిచ్చారు. కనీసం సర్వే లేదు హద్దులు లేవు రెండు ఎకరాలు దాదాపుగా 200 మందికి పంచి ఇచ్చారు అంటే ఒక్కొక్క మనిషికి రోడ్లు అవి పోను 5 అంకణాలు లోపు ఉండే పరిస్థితి. అనేక ఎకరాలకు పొలాలకు నీరుందించే కోవూరు మల్దేవు గుర్రపు డెక్కలతో నిండిపోయి నీటి పకరుదల లేక ఇబ్బందిగా ఉంటే, పూడిక పనులు కూడా చేయించలేరు. వీటి గురించి ఏమన్నా ప్రశ్నిస్తే అనుచరులు వచ్చి ఎకరానికి ఎకరానికి ఎన్ని సెంట్లు, సెంటుకి ఎన్ని అంకణాలు నేను ప్రశ్నిస్తారు కానీ అవసరమైన పనులు మాత్రం చేయరు. ఇకపోతే మా పాలేరు నాని...

పేపర్ ఒకటి తీసుకొని పవన్ కళ్యాణ్ గారి మీటింగ్ స్టార్ట్ చేయంగానే ఎక్కడెక్కడ వక్రీకరించగలం అని వెతుక్కునే తిక్కలోడు. ప్రజలు రేషన్ కార్డుల కోసం పడే ఇబ్బందులు చూడలేక మ్యారేజ్ అయిన ప్రతి ఒక్కరికి రిజిస్టర్ ఆఫీస్ లో రేషన్ కార్డు ఇప్పిస్తానని పవన్ కళ్యాణ్ గారు చెప్తే. మా పిచ్చోడికి కొన్ని రకాల ప్రభుత్వ హక్కులకు కొన్ని అవసరాలకు మ్యారేజ్ రిజిస్టర్ సర్టిఫికెట్ తీసుకుంటారని..అది రిజిస్టర్ ఆఫీస్ లో ఇస్తారని తెలిసినట్లు లేదు. రేషన్ కార్డులు మ్యారేజ్ అయిన తక్షణమే ఇప్పిస్తానన్న మాట ఎక్కినట్టు లేదు ఈడికి. ప్రతి పాయింట్ రాసుకుని చదువుకున్న పిచ్చోడు ప్రతి నియోజకవర్గంలో 500 మందికి 10 లక్షల రూపాయలు స్వయం ఉపాధికి రుణాలు కలిపిస్తానన్నారు దాని గురించి ఏం మాట్లాడుతారో తెలపాలి.. ఒక చెప్పుకు మరో చెప్పు చూపించి డబల్ గా ఏడుస్తున్న పేర్ని నాని చనిపోయిన కౌలు రైతుల కుటుంబాలకు ఇచ్చిన 30 కోట్లకు డబల్ 60 కోట్లు నీవు గాని నీ ప్రభుత్వం గానీ ఇవ్వగలరేమో ఆలోచించుకోవాలి. అదే శ్రద్ధ తో చక్కగా మీ మేనిఫెస్టో పక్కన పెట్టుకొని ఏమేమి చేయలేకపోయాం చూసుకుంటే మంచిది... మద్యపానం పూర్తిగా నిషేధం కరెంటు చార్జీలు అసలు తగ్గించటం, సిపిఎస్ రాగానే రద్దు చేస్తాం లాంటి హామీలు ఎన్నో ఉన్నాయిహరాజధాని లేకుండా పరిపాలన సాగించిన ఏకైక ముఖ్యమంత్రి మీ జగన్మోహన్ రెడ్డి అని కూడా చరిత్రలో నిలిచిపోతుంది. ఇంకా వాగుతూ కాపులను మోసం చేస్తున్నాడు పవన్ కళ్యాణ్ అన్నారు కాపులు...వారొక్కరు ఓటేస్తే ఆయన సీఎం అవరు అనేది ఈ పిచ్చోడికి తెలియకపోవచ్చు. గత ప్రభుత్వాలు ఎంతో కొంత ఐదు పర్సెంట్ ఇస్తామని చెప్పిన కాపు రిజర్వేషన్ అస్సలు వీలు కాదని కరాఖండిగా చెప్పిన జగన్మోహన్ రెడ్డిని కాపులు ఎందుకు నమ్మాలో తెలపాలి. కనీసం బిడ్డల చదువుకు ఇస్తానన్న రుణాలు కూడా వారికి అందట్లేదు.. ఈసారి కూడా కాపులు బలి పశువులు కావాలి అని మీరు ఆలోచిస్తున్నట్లు జరగదు. వారికి ఏం కావాలో వారికి తెలుసు చక్కటి ఆలోచనతో కాపులందరూ కూడా ముందుకెళ్ళి పవన్ కళ్యాణ్ గారికి మద్దతు ఇస్తున్నారు. మీ ప్రభుత్వాలు కి మరొక సంవత్సరం మాత్రమే సమయం ఉంది.. ఏమేమి మంచి పనులు చేసి నిరూపించుకుంటారో చూసుకోండి... ఇప్పటికే ఆకాశమంత విమర్శలను, వ్యతిరేకతను మూటకట్టుకున్నారు మీరు రాబోయే రోజుల్లో ఎమ్మెల్యేలుగా గెలిచే పరిస్థితి లేదు. మీ ప్రభుత్వానికి ఇవే చివరి రోజులు రాసి పెట్టుకోండి అని తెలిపారు. పవన్ కళ్యాణ్ గారు జనవాణి ప్రోగ్రాం లో ప్రజలు అనేక రకమైన సమస్యలు ఆయన ముందుకు వచ్చి వాటిని తీర్చగల నాయకుడు పవన్ కళ్యాణ్ గారేఅని నమ్ముతున్నారు. అదే సమస్యలు మీ జగనన్నకి చెబుతాం కార్యక్రమం కు వస్తున్నాయా వస్తే ప్రభుత్వంలో ఉన్న మీరేం సమాధానం చెబుతున్నారు కూడా తెలియజేయాలి అని తెలిపారు. జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ గారికి వస్తున్న విశేష ఆదరణ తట్టుకోలేక ఏడుపులు ఏడుస్తున్న పిచ్చి వ్యక్తులకు ప్రజలు గుణపాఠం చెప్పాలని కోరారు.. ఈ కార్యక్రమంలో జనసేన ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ తో జిల్లా ఉపాధ్యక్షుడు సుధీర్, శ్రీనివాస రెడ్డి, అల్తాఫ్, పవన్, వర్షన్, సాయి, షారూ, కాసిఫ్, కార్యదర్శి ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల కుటుంబాల్లో వెలుగులు నింపడమే జనసేన లక్ష్యం

శతఘ్ని న్యూస్: నరసాపురం నియోజకవర్గం: జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం నరసాపురం నియోజకవర్గ ఇంచార్జి, పీఏసీ సభ్యులు మరియు రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ ఛైర్మెన్ బొమ్మిడి నాయకర్ మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో నాయకర్ మాట్లాడుతూ.. మత్స్యకారులను జగన్ ప్రభుత్వం మభ్యపెడుతుందని జనసేన నర్సాపురం నియోజకవర్గ ఇన్చార్జి బొమ్మిడి నాయకర్ అన్నారు. అటు రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాలలోనూ మత్స్యకారులకు మేలు చేశామని చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. ఆక్వా యూనివర్సిటీ ఒక మెట్టు కూడా కదల్లేదని ఆయన ఎద్దేవా చేశారు. ఫిషింగ్ హార్బర్ నిర్మాణం అంటూ గాల్లో పేక మేడలు కట్టారని అన్నారు. పవన్ కళ్యాణ్ విమర్శిస్తున్న మంత్రులు నోరు అదుపులో పెట్టుకోవాలని లేకపోతే తగిన మూల్యం చెల్లించిక తప్పదు అన్నారు. జూన్ 24, 25వ తేదీలలో జరగబోయే వారాహి యాత్రను జనసేన నాయకులు, అభిమానులు అందరూ జయప్రదం చేసి విజయవంతం చేయాలని ఆయన కోరారు. రాబోయే కాలంలో పవన్ సీఎం అవ్వడం తథ్యమని, దానిని ఎవరు ఆపలేరని నాయకర్ స్పష్టం చేశారు. ప్రజల్లో పవన్ కు పెరుగుతున్న ఆదరణ చూసే వైసీపీ నాయకులు ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని దానిని ప్రజలందరూ గమనిస్తున్నారని, ఎన్నికలలో అధికార పార్టీకి తగిన బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. ప్రజానాడి జనసేన వైపై ఉందని తప్పకుండా జనసేన ప్రభుత్వం అధికారుల్లో వస్తుందని ఆయన అన్నారు. పవన్ కళ్యాణ్ మాత్రమే మత్స్యకారులకు తగిన న్యాయం చేస్తారని, మత్స్యకారుల కుటుంబాల్లో వెలుగులు నింపడమే జనసేన లక్ష్యం అని నాయకర్ స్పష్టం చేశారు. అనంతరం వారాహి యాత్ర పోస్టర్ ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులకు, వీరమహిళలు పాల్గొన్నారు.

నాణ్యతలేని రోడ్లకు కారణం అధికారులా?.. కాంట్రాక్టర్లా?

శతఘ్ని న్యూస్: అరకు నియోజకవర్గం: పెదబయలు మండలంలో శిరీష పల్లి నుండి బీట్ రోడ్డు తోటల గొంది గ్రామము వరకూ నాణ్యతా లోపం కారణంగా కనీసం సంవత్సరం కాకుండా పూర్తిగా పాడైపోయింది. ఈ సమస్యపై స్పందించిన పెదబయలు మండల జనసేన అధ్యక్షులు జాగరపు పవన్ మీడియా ముఖంగా మాట్లాడుతూ ఈ రోడ్డుపై నిత్యం ప్రయాణం సాగిస్తున్న వాహనదారులు ఇబ్బంది పడుతూ, అప్పుడప్పుడు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ రోడ్డు వలన ప్రజలకు ఏమి ప్రయోజనం, కష్టాలు దుఃఖాలు తప్ప, మీ గ్రామానికి రోడ్లు వేశాం అభివృద్ధి జరిగింది అని చెప్పుకునే నాయకులు ఒకసారి ఈ నాణ్యత లేని రోడ్డు దుస్థితి చూడండి. నాణ్యత లేని రోడ్లు వేయటం వలన అభివృద్ధి ఎక్కడ జరిగింది. నాణ్యతలేని రోడ్లకు కారణం అధికారులా?.. లేక కాంట్రాక్టర్లా? అని పవన్ ప్రశ్నించారు. సంబదిత అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ తరపున పవన్ డిమాండ్ చేసారు.



శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
శనివారం, 17 జూన్ 2023



శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

SRI TV

శనివారం, 17 జూన్ 2023